నవభూమి
www.navabhoomi.in
5 విజయవాడ
ఆదివారం
10 । ఆగస్టు ,2025

# రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం ఆగస్టు 09 నవభూమి :** నా విజయంలో మహిళల పాత్ర చాలా కీలకంగా ఉందని వారు ఎంతో చైతన్యం ఓటు వేసి నన్ని గెలిపించారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈ నాలుగేళ్లలో వారికి అన్ని విధాలుగా మేలు చేసే విధంగా పని చేస్తానని రక్షా బంధన్ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యేకు రాఖీ కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావడంతో సందడి వాతావరణం కనిపించింది. ముందుగా ఎమ్మెల్యే నివాసంలో తన సోదరీమణులు ప్రతిమ, నిత్యలు రాఖీలు కట్టి, స్వీట్ తినిపించి అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేకు బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించారు. తెలుగు మహిళలు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ పలు అంశాల గురించి చర్చించారు. ఈసందర్భంగా ఆయన అర్బన్ నియోజకవర్గంలోని మహిళలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన ఎన్నికల్లో మహిళలు నన్ని దీవించి భారీ మెజార్టీతో గెలిపించారని.. వారికి రుణపడి ఉన్నానన్నారు. వారికి ఏ కష్టం ఉన్నా ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో మహిళల భద్రత, ప్రశాంత వాతావరణం చాలా ముఖ్యమన్నారు. దీనికి అనుగుణంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రానున్న రోజుల్లో వారికి మేలు చేసే విధంగా పని చేస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

## మాజీ హెూంమంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు



**దెందులూరు ఆగస్టు 8 నవభూమి :** రాఖీ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంట తమ అన్నలకు తమ్ముళ్లకు అక్కలు చెల్లెళ్లు రాఖీలు కట్టి తమ ప్రేమను చాటుకున్నారు. ఏపీ రాష్ట్ర మాజీ హెూంమంత్రి తానేటి వనిత తన అన్నయ్య తమ్ముళ్ళతోపాటు తన బంధువు తమ్ముడు వరసైన సీనియర్ జర్నలిస్ట్ కొత్తపల్లి వంశీ కుమార్ కు రాఖీ పండుగ సందర్భంగా స్వయంగా రాఖీని కట్టింది. ఈ సందర్భంగా వంశీ కుమార్ తన ప్రేమను చాటి అక్కకు ప్రేమతో స్వీటును అందించి కృతజ్ఞతలు తెలిపారు.

## ఈదుపల్లి ఈశ్వర్ ప్రసాద్‌కు ఆక్సిజన్ మిషన్ అందిస్తున్న కొఠారు ఆదిశేషు,లక్ష్మి దంపతులు



**దెందులూరు ఆగస్టు 9 నవభూమి :** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఆశయాలు, ఆదేశాలతో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలపేతాం చేస్తూనే జనసేన కార్యకర్తలను ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నానని కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతుందని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషు, లక్ష్మీ దంపతులు తెలిపారు. దెందులూరు గ్రామానికి చెందిన ఈదుపల్లి ఈశ్వర్ ప్రసాద్ అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఆక్సిజన్ అందక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు అనుగుణంగా రూ 30000 విలువ చేసే ఆక్సిజన్ మిషన్ ను దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు, లక్ష్మీ దంపతులు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఈదుపల్లి ఈశ్వర్ ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆక్సిజన్ మిషను అందజేశారు. వారి వెంట పలువురు జనసైనికులు వీర మహిళలు ఉన్నారు

## రాఖీ పండుగ సందర్భంగా పలువురు జనసేన కార్యకర్తలు నాయకులకు రాఖీలు కట్టిన కొఠారు లక్ష్మి



**దెందులూరు ఆగస్టు 9 నవభూమి. :** రాఖీ పౌర్ణమి సందర్భంగా దెందులూరు నియోజకవర్గం లో పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు రూరల్ మండలం పరిధిలో అత్యంత వైభవంగా కనుల పండుగ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ జనసేన ముఖ్య నాయకురాలు, కొఠారు ఆదిశేషు సతీమణి జనసేన ముఖ్య వీర మహిళా నాయకురాలు కొఠారు లక్ష్మి రాఖీ పౌర్ణమి సందర్భంగా తన అన్నయ్యలకు తమ్ముళ్లకు రాఖీ కట్టి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తన సోదరులు పూజారి సీతారాం, తిరుపతి వాసు పలువురికి లక్ష్మి రాఖీలు కట్టి రాఖీ శుభాకాంక్షలు తెలిపారు.

## పలువురు ప్రముఖులకు రాఖీ కట్టిన కొల్లేరు సంక్షేమ సేవా సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి



**దెందులూరు ఆగస్టు 9 నవభూమి. :** రాఖీ పండుగ సందర్భంగా కొల్లేరు గ్రామాల ఆడపడుచు, పడిచింత పాడు గ్రామానికి చెందిన దెందులూరు నియోజకవర్గం మహిళా నాయకురాలు, కొల్లేరు సంక్షేమ సేవా సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి రాఖీ పౌర్ణమి సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు దెందులూరు నియోజకవర్గం లో ని దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా చింతమనేని ప్రభాకర్కు రాఖీని కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి కి రాఖీలు కట్టి పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ బడేటి చంటి లు ఆడపడుచు గా భావించి స్వీట్లు, పుట్టింటి చీరను అందించారు. వీరితోపాటు కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ కు రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు



# దళితులపై దాడి వైసిపి క్రూరత్వం

- వైసీపీ పార్టీకి ర్యాలీలకు పరామర్శలకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దు -రంగయ్య
- సమతా సైనిక్ దళ్ రంగయ్య
- దళితులపై వైసీపీ దాడులను ఆపండి -సమతా సైనిక్ దళ్
- జగన్ కాన్వాయ్ తొక్కి దళితుడు సింగయ్య మృతికి వైసిపి కారణం



**ఎమ్మిగనూరు ఆగస్టు 09 (నవభూమి న్యూస్ ):** దళితులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నమన్న భ్రమలో దళిత యువకుడు పై తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దాడి చేయడం కోరమయిందని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు రంగయ్య ఆవేదం వ్యక్తం చేశారు.ఎమ్మిగనూరు పట్టణంలో సంతా సైనిక్ దళ్ కార్యాలయంలో సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పాత్రిక సమావేశం లో రంగయ్య మాట్లాడుతూ, సాక్షాత్తు శ్రీ వేంకటేశ్వరస్వామి సాక్షిగా మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దళిత యువకున్ని నిర్భందించి విచక్షణ రహితంగా దాడి చేయడం చాలా దుర్మార్గం అని రంగయ్య, ఖండించారు. ఇంకా వైసీపీ నాయకులు అధికారంలో ఉన్నాం అనే భ్రమలో దాడులు చేస్తున్నారు అని తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి, కార్ల కింద సింగయ్య అనే దళితుడిని చంపేస్తే ఆ పార్టీ నాయకులు దాడులకు తెగబడుతున్నారు ఈ నరరూప రాక్షసులను అనగాద్రొక్కి ఉక్కుపాదం మోపాలని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.దళితులే నిన్ను గద్య దింపారాని మనసులో పెట్టుకుని దాడులకు ప్రోత్సహం ఇస్తున్నారా అని ప్రశ్నించారు. దళితుల జోలికి వస్తే గత ఎన్నికల లో రెండు సంఖ్యలకు పరిమితం చేశారు రాబోయే ఎన్నికలలో ఒక సంఖ్య కె ప్రజలు నిన్ను పరిమితం చేస్తారని హెచ్చరించారు. రాష్ట్రము లో సూపర్ సిక్స్ పథకాలతో సుభిక్షంగా ఉంది అని అది ఓర్వలేక ఓటమికి కారణం అయిన దళితుల పై దాడి కి యత్నిస్తున్నారని రంగయ్య తెలిపారు.గతం లో కోడికత్తి శ్రీను కేసులో పోరాటం చేసి మిమల్ని పరిగెత్తించింది సమతా సైనిక్ దళ్ సైనికులే అని గత మీ ప్రభుత్వం లో దళితులకు దాడులతో డోర్ డెలివరీ లతో చుక్కలు చూపించరని ఇప్పుడు కూడా దాడులు కొనసాగిస్తే మీ పార్టీ ఎమ్మెల్యే ల ఇళ్లను ముట్టడి చేస్తాం అని హెచ్చరించారు.జగన్ రెడ్డి గారు ఎక్కడ పరామర్శకి వెళ్లిన రాష్ట్ర నలుమూలల లో జనాల ను పోగుచేస్తున్నారు. ఆ జిల్లా లో మీ పార్టీ కి కార్యకర్తలు కూడా కరువైనరా అని ప్రశ్నించారు. వేలాదిగా తరలి రావడం కార్లకింద తొక్కించడం ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించారు.అందుకే జగన్ రెడ్డి పరామర్శలకు ర్యాలీ లకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దు అని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.కార్యక్రమం లో సమతా సైనిక్ దళ్ రాయలసీమ నాయకులు పరమేష్, జిల్లా నాయకులు రాముడు, సీనియర్ నాయకులు నాగప్ప, రాజోలుప్ప, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ప్రైవేటు వైద్యశాలల్లో తనిఖీ






**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 9:**ఆత్మకూరులోని పలు ప్రైవేటు వైద్యశాలల్లో జరుగుతున్న వైద్యం గురించి నిర్వహిస్తున్న సేవలు గురించి జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఆత్మకూరు వైద్యాధికారిణి ఆస్మా శనివారం తనిఖీ చేశారు.నెల్లూరు డిస్టిక్ మెడికల్ , హెల్త్ అధికారిని ఆదేశాల మేరకు ఆత్మకూర్ అర్బన్ హెల్త్ సెంటర్లో వైద్యాధికారినిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎస్ కె అస్మా ఆత్మకూర్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రైవేటు హాస్పిటల్లో తనిఖీలు చేశారు. అభిరామ్ సూపర్ స్పెషలిటి హాస్పిటల్ ,శ్రీవారి హాస్పిటల్ ,ఆదిశేషయ్య చిన్నపిల్లల హాస్పిటల్, డాక్టర్ అనంత్ చిన్నపిల్లల హాస్పిటల్, డాక్టర్ ప్రవీణ్ హాస్పిటల్, నిత్య దయాగ్నస్టిస్ ల్యాబ్స్ , అపోలో ల్యాబ్ ని తనిఖీ నిర్వహించినారు. ఈ తనిఖీలలో భాగంగా ప్రైవేట్ హాస్పిటల్ యజమానులకు హాస్పిటల్ రిజిస్ట్రేషన్ కు రిజిస్ట్రేషన్ ఉందా లేదా అలాగే పొల్యూషన్ సర్టిఫికేట్ ఉన్నదా లేదా , పరిశీలించారు. ఫైర్ కి సంబంధించిన సర్టిఫికెట్లు క్షుణ్ణంగా పరిశీలించినారు. అలాగే హాస్పిటల్లో ఉన్నటువంటి ల్యాబ్ లను తనిఖీ నిర్వహించి సక్రమంగా సమగ్రామగా రక్తపరీక్షలు నిర్వహించాలని సూచించారు. అలాగే హాస్పిటల్ లో ఉన్నటువంటి మందుల షాపులను కూడా తనిఖీ నిర్వహించారు.ఎమర్జెన్సీ మెడిసిన్స్ ఉన్నాయా లేవా అని విచారించారు. అలాగే అన్ని వ్యాధులకు సంబంధించినటువంటి మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేశారు. గడువు ముగిసిన మందులను ఎప్పటికప్పుడు చూసి తొలగించాలని సూచించారు. హాస్పిటల్ పరిసరాలు అన్ని పరిశీలించి బాత్రూం లు , లెట్రిన్లు పరిశీలించారు. హాస్పిటల్ సంబంధించినటువంటి కాన్పు గదిలో ఆపరేషన్ థియేటర్లో పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఎప్పటికప్పుడు స్టెరైజేషన్ చేయాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రతి ల్యాబ్ కు సంబంధించిన రేట్లు డిస్ప్లే చేయాలని తెలియజేశారు. హాస్పిటల్ వచ్చే రోగులకు వసతులు ఏర్పాటు చేయాలని అలాగే త్రాగునీటిని కూడా అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. ఎమర్జెన్సీ వార్డులో ఉన్నటువంటి రోగులను కూడా కలిసి మాట్లాడి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 108 ద్వారా నెల్లూరుకి వైద్యశాలకు రిఫర్ చేయాలని తెలియజేశారు. పై కార్యక్రమాలలో డాక్టర్ ఎస్ కే అస్మ వెంట ఎంపీ హెచ్ ఇ ఓ సుధాకర్ , ల్యాబ్ టెక్నీషియన్. సుధాకర్ , ఎం పి హెచ్ ఎ మేల్ రవీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# 14నెలల్లో రూ.1.75కోట్లు సీఎంఆర్‌ఎఫ్ నిధులు

- సీఎం చంద్రబాబుకు అర్బన్ నియోజవర్గంపై ఉన్న ప్రేమకు నిదర్శనం
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం ఆగస్టు 09 నవభూమి:** 14 నెలల కాలంలోనే ఒక్క అనంతపురం అర్బన్ నియోజకవర్గానికే రూ.1.75 కోట్లు సీఎంఆర్ఎఫ్ నిధులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంజూరు చేశారని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం ఆరు మందికి రూ.6.50 లక్షలు చెక్కులు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే దగ్గుపాటికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం నగరంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారని.. అడిగిన వెంటనే సాయం చేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్మోహన్ రెడ్డి ఒకరికి కూడా ఇలాంటి సాయం చేయలేదని విమర్శలు చేశారు. ఆయన పాలనలో ఎక్కడ చూసినా గుంతలు రోడ్లు కనిపించేవని.. కానీ ప్రస్తుతం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు మరమ్మతులు చేశారన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా లక్షకు పైగా ఇళ్ల వద్దకు మేము వెళ్లామని.. ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించామన్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వచ్చిందన్నారు. తొలి సంతకం ద్వారానే ఐదు కీలక హామీలు నెరవేర్చడంతో పాటు 47 వేల కోట్ల రూపాయలు బీసీలకు కేటాయించారన్నారు. పదివేల కోట్ల రూపాయలు తల్లికి వందనం ద్వారా అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకు 7వేల రూపాయలు అందించినట్లు వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రానికి 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి.. 8.50లక్షల ఉద్యోగాలు కూడా ఇప్పటికే ఇచ్చారన్నారు. 2027 కి పోలవరం పూర్తి చేస్తామని.. అమరావతిని ప్రపంచంలోనే ఒక ఆదర్శ రాజధానిగా తీర్చిదిద్దుతామన్నారు. మరో నాలుగేళ్లలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి సంక్షేమాన్ని చూస్తారన్నారు. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో హంద్రీనీవా కాల్వను 1800క్యూసెక్కుల నుంచి 3600 క్యూసెక్కులకు సామర్థ్యాన్ని పెంచారన్నారు. 100 రోజుల్లోనే ఈ పనులు పూర్తి చేసి రికార్డు సృష్టించారన్నారు. అర్బన్ నియోజకవర్గంలో సమస్యకు కూడా ముగింపు పలబోతున్నామని.. అక్టోబర్ రెండు నాటికి అక్కడ చెత్త లేకుండా చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఈరోజు అహ్మద్, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, బెస్త సాధికార సమితి రాష్ట్ర నాయకుడు చేపల హరి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సైఫుద్దీన్, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లెల దుర్గేష్, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, టైలర్ సీనా, రామకృష్ణ, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా స్ఫూర్తితో బీజేపీని గద్దె దింపాలని కాంగ్రెస్ పిలుపు

**చీమకుర్తి, ఆగస్టు 9 (నవభూమి)** చీమకుర్తి జె. ఎం కన్వెన్షన్ సెంటర్‌లో సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్తగా పసుమర్తి సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గాంధీ నగర్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం నుండి బహిరంగ సభ స్థలానికి భారీ ర్యాలీ నిర్వహించారు.మాజీ కేంద్ర మంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.డి. శీలం మాట్లాడుతూ, బీజేపీ రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తోందని, గ్రామస్థాయి వరకు రాహుల్ గాంధీ సందేశాన్ని చేర్చాలని పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో బీజేపీని అధికారంలోనుండి దించాలని, ఈ నెలాఖరుకల్లా మండల కమిటీలను పూర్తి చేయాలని సూచించారు.సుధాకర్, నియోజకవర్గ ప్రజల సమస్యల పట్ల బలమైన గొంతుకగా నిలిచి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు, వందలాది కార్యకర్తలు పాల్గొని పట్టణాన్ని పార్టీ జెండాలతో అలంకరించారు.





## దేవుని సమక్షంలో రాఖీ కట్టించుకున్న డిపిఆర్



**దెందులూరు ఆగస్టు 9 నవభూమి :** ఈరోజు రాఖీ పండుగ సందర్భంగా దెందులూరు ప్రజా సేవకుడు డి పి ఆర్ ఎన్టీఆర్ జిల్లా పెద్దాపురం నుంచి తెలంగాణ జమలాపురం పాదయాత్రగా నడిచి వెళ్లి శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దేవుణ్ణి దర్శించుకుని డి పి ఆర్ తన తోడబుట్టిన చెల్లితో జమలాపురం స్వామి వారి సన్నిధిలో రాఖి కట్టించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే అందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. జయహెూ రథసారథి వాసు ఏలేటి కమిటీ డ్రైవర్ సభ్యులందరికీ రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఇబ్బందులు వచ్చిన డ్రైవర్లుగా దేశంలో ఎక్కడ ఉన్నా రాఖీ పండుగ సందర్భంగా రాఖీలు కట్టించుకుని తమ చెల్లెలికి అక్కలకు బహుమతులు అందిస్తామని ప్రజా సేవకుడు ధరణికోట పోతురాజు తెలిపారు

## నేడు అనుమసముద్రంపేట మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**ఆత్మకూరు నవభూమి ఆగస్టు 9:**ఏఎస్ పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఆదివారం10.08.2025న ఉదయం 10:30 గంటలకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి బోయళ్ళ పద్మజా రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు.అనుమసముద్రంపేట మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం లో పలు శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని అధికారులు ఎంపీటీసీలు జడ్పిటిసి కార్యదర్శులు పాల్గొనాలని తెలిపారు.

## దెందులూరులో అభయాంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



**దెందులూరు ఆగస్టు 9 నవభూమి :** దెందులూరు గ్రామంలోని ఇంద్రవనం వీధిలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కనుల పండుగ జరిగాయి. దెందులూరు గ్రామ ప్రముఖులు ప్రగతి విద్యాసంస్థల అధినేత మోటపర్తి రాజాబాబు, శ్రీమతి రాజేశ్వరి దంపతులు, సుగిశెట్టి నూకరాజు పద్మశ్రీ దంపతులు , గ్రామస్తుల ఆధ్వర్యంలో అభయాంజనేయ స్వామికి తమలపాకులతో ప్రత్యేక అర్చనలు అభిషేకాలు నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా భక్తులు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 11 గంటలకు అభయాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో భారీ అన్నదాన నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## అయ్యప్పరాజుగూడెంలో చండీయాగంలో పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ బాబు



**దెందులూరు ఆగస్టు 9 నవభూమి :** లింగపాలెం మండలం తెలుగుదేశం పార్టీ యువ నేత, అయ్యప్పరాజు గూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం జిల్లా పార్టీ అధికార ప్రతినిధి పిల్లల శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో జరిగిన చండీయాగం లోకకళ్యాణార్థం నిర్వహించారు. కార్యక్రమానికి చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ బాబు హాజరై వేద పండితుల ఆశీర్వచనాలు శాసనసభ్యుల దంపతులు పొందారు.

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

**అనంతపురం** అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం గౌరవ రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి బ్రహ్మకుమారీలు రాఖీ కట్టి రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.





నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
ఆదివారం
10 ఆగస్టు ,2025



## దళితులపై దాడులను సహించలేదు.. ప్రభుత్వం వెంటనే అరికట్టాలి

**కాశినాయన ఆగస్టు 09 (నవభూమి):** పోరుమామిళ్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో శనివారం దళిత , గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ. దళితులపై జరుగుతున్న దాడులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి. తిరుపతిలో జరిగిన దళిత యువకుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో ఎక్కడ చూసినా దళితులపై దాడులు , అరాచకాలు మహిళలపై మరియు చిన్న పిల్లలపై అత్యాచారాలు అధికమయ్యాయి. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ముందు ముందు ఇలాంటివి జరగకుండా గట్టి చర్యలు చేపట్టాలని కోరడమైనది. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నా అమలు పరిచే రాజ్యాంగ యంత్రంగానికి చిత్తశుద్ధి లేకపోవడంతో దళిత గిరిజనులు రాజ్యాంగ రక్షణ కోసం పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది అన్నారు. రాకెట్ వేగంతో ముందున్న మనం ఇంకా దళిత గిరిజనుల విషయంలో చాలా అనాగరికంగా వ్యవహరించడం విషాదం అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సమ సమాజం సాధించాలంటే దేశంలో దళిత గిరిజనులు ఐక్యం కావాలన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మరియు బద్వేల్ దళిత గిరిజన జెపిసి డివిజన్ చైర్మన్. ముత్యాల ప్రసాద్ రావు. టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు. బండి ఓబులేసు , బాలస్వామి , బద్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గుడిమే సోమయ్య దళిత గిరిజన జేఏసీ బద్వేల్ డివిజన్ కార్యదర్శ , కదుగు బాబు ఎస్సీ సెల్ వైఎస్ఆర్పిపి జిల్లా కార్యదర్శి. మూర తోటి ఆలివేర్. దళిత గిరిజన జేఏసీ బ్రహ్మంగారిమఠం అధ్యక్షులు. జక్కుల గురయ్యా దళిత గిరిజన జేఏసీ పోరుమామల మండలం ఉపాధ్యక్షులు. ముత్యాల చెనరాయుడు దళిత గిరిజన జేఏసీ బద్వేల్ డివిజన్ కన్వీనర్ పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి 6 కుటుంబాలు టిడిపిలోకి చేరిక





**అనంతపురం ఆగస్టు 09 నవ భూమి:** బుక్కపట్నం మండలం సికాయవారిపల్లి వైసీపీకి చెందిన జి సూర్యనారాయణ వెంకట్ రాముడు ,మాధవ జి వెంకట్రాముడు తోపాటు 6కుటుంబాలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన వారికి మాజీ మంత్రి , ఎమ్మెల్యే టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. బుక్కపట్నం మండల కేంద్రంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా టీడీపీ కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం జెండా రెపరెపలాడేలా కార్యకర్తలు సైనికుల పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.

## ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ జన్మదిన వేడుకలు

### వేల పసిగుండెలను కాపాడిన మనసున్న మారాజు మహేష్ బాబు





**ఎమ్మిగనూరు, ఆగస్టు 09 (నవభూమి):** కష్ట కాలంలో నేనున్నానంటూ ముందుకొచ్చి ఎన్నో సేవలు అందించి,ఎంతోమంది చిన్నారులకు పునర్జన్మ ఇస్తున్న మనసున్న మహారాజు తెలుగు సూపర్ స్టార్ మహేష్ బాబు 50 వ జన్మదిన వేడుకలు కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఫ్యాన్స్ అధ్యక్షుడు వహాబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని స్థానిక మిని శ్రీనివాస థియేటర్ నందు శనివారం అభిమానుల సమక్షంలో థియేటర్ యజమానులు నాగిరెడ్డి,వంశీరెడ్డి లు కేక్ ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం పట్టణంలోని మహాత్మా గాంధీ బ్లడ్ సెంటర్ కు రక్తదానం చేసి బ్లడ్ డోనేట్ చేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి,వంశీరెడ్డి,వహాబ్ లు మాట్లాడుతూ..లెజెండరీ యాక్టర్ సూపర్ స్టార్ కృష్ణ కుమారుడిగా పరిచయమైనా చిన్న తనంలోనే ఎవరికి సాధ్యం కాని రీతిలో గుర్తింపును సొంతం చేసుకున్నారన్నారు. 4500 కు పైగా చిన్న పిల్లల గుండె ఆపరేషన్లు చేయించి కోట్ల రూపాయలను అందిస్తూ ఔదార్యాన్ని చాటుకుంటున్నారన్నారు. రీరిలీజ్ అయిన అతడు చిత్రం వసూళ్లు మహేష్ బాబు ఫౌండేషన్ అందుతాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ అభిమానులు ఆనంద్, శ్రీనివాసులు,మధు,ఫిల్మ్ ఆర్ట్ డైరెక్టర్ మణికంట,అరుణ్,సుమేద్,గిరీష్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు అంబేద్కర్ చిత్రపటం అందజేత

**ఎమ్మిగనూరు ఆగస్టు 09 (నవభూమి న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ ఇన్చార్జి కదిరికోట రాజు రిసెప్షన్ కార్యక్రమానికి వెళ్లిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ నేడు వధూవరులను ఆశీర్వదించి వారికి లిభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌లి చిత్రపటం అందజేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం స్థాపించినప్పటి నుంచి నేటివరకు 2366 అంబేద్కర్ చిత్రపటాలు అందజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కులమతాలకు అతీతంగా దేవుళ్ళ ఫోటోలతో సమానంగా ప్రతి ఇంటికి అంబేద్కర్ చిత్రపటాలు అందజేస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతరాజు మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు గుంటెప్ప మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు టౌన్ మహిళా అధ్యక్షురాలు కదిరికోట పద్మక్కమా వారధి పేపర్ ఆంధ్ర,తెలంగాణ,కర్ణాటక బ్యూరో, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### వైసీపీ హయంలో చేసిన అప్పుల వల్ల ప్రతి కుటుంబంపై

# రూ.5 లక్షల అప్పులభారం

- కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు
- పార్టీకి బాగా పనిచేసిన వారికే పెద్ద పీట
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే





**అనంతపురం ఆగస్టు 09 నవభూమి :** వైసీపీ ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అనాలోచిత విధానాల వల్ల రాష్ట్రంలోని ప్రతి కుటుంబం పై రూ. 5లక్షల అప్పుల భారం పడుతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అప్పుల ఆంధ్రప్రదేశ్ గా ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తున్నాడని తెలిపారు. బుక్క పట్నం ప్రాథమిక సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులు చెన్నకృష్ణ చైర్మన్ గా జయరాం ,గంగాధర్ లు డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మాట్లాడారు. అంతకు ముందు బుక్క పట్నం కు విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర కు ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి మండల ప్రజలు పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ అపూర్వ స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు తరలివచ్చారు. బుక్క పట్నం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి చైతన్య రథం పై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు టిడిపి మండల కన్వీనర్ మల్లిరెడ్డి తో పాటు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలతో పిఎసిఎస్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, టీడీపీకి బాగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వ పదవులు లభిస్తాయని అన్నారు. పార్టీకి పనిచేసిన కార్యకర్తలకే పార్టీ తగిన గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ పదవుల్లో పెద్ద పీట వేస్తోందని తెలిపారు. అందుకు ఉదాహరణ ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకవర్గ సభ్యులే నిదర్శనం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోని అనేక సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో హయాంలో ప్రజలు ఎవరు ఆనందంగా లేరని గుర్తు చేశారు .జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ప్రతిదాంట్లో అవినీతి జరిగిందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం పై ఐదు లక్షల రూపాయలు అప్పులు భారాన్ని ఈ రాష్ట్ర ప్రజలపై గత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మోపాడని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితులనుంచి ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రతినెల ఒకటో తారీఖున 65 లక్షల కుటుంబాలకు 5000 కోట్లకు పైగా పెన్షన్ కోసం దేశంలోనే అత్యధిక రాష్ట్ర బడ్జెట్ ను దేశంలోనే ఏపీ పేద ప్రజల కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా తల్లికి వందనం గొప్ప పథకమని ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 8700 కోట్లు చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ 13 వేలు కూటమి ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. కొత్త బొమ్మల దీపం పథకం ద్వారా ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ప్రతి ఏటా 20,000 సాయం కింద తొలివిడతగా రూ. 7000 ల చొప్పున రైతుల ఖాతాలో సుమారు 10 వేల కోట్ల రూపాయలు పైగా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు ఎన్నికలకు ముందు టిడిపి ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 95% హామీలను నెరవేర్చిందని ఎమ్మెల్యే వెల్లడించారు. పుట్టపర్తి నియోజకవర్గం రాష్ట్రంలో ఒక ప్రత్యేక మోడల్ అభివృద్ధి నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100 వ జయించవాలకు జై లుకాస్ కంపెనీ సహాయ సహకారాలతో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో కూడా పార్కు అభివృద్ధి పనులు చేపట్టినందుకు ఆ సంస్థ ప్రతినిధులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బుక్కపట్నం మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వసతిగృహా నిర్మాణానికి 3 కోట్లు మంజూరు చేస్తామని ముందుకొచ్చిన సత్యసాయి ట్రస్ట్ సెంట్రల్ కార్యదర్శి ఆర్జీ రత్నాకర్ కు , ట్రస్టు సభ్యులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే పెద్ద ఎత్తున పెన్షన్ మంజూరు చేస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందంటే ఆంధ్రప్రదేశ్ ఒకటే అన్నారు. తెలుగుదేశం పార్టీది పేదల పక్షపాత పార్టీ అని కొనియాడారు. ఐదు రూపాయలకే రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని పేదలకు మూడు పూటలా అందించాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా 200 కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అతి త్వరలో కొత్త చెరువులో కూడా అన్న క్యాంటీన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగ గుర్తించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కోరిన వెంటనే ప్రభుత్వం స్పందించి బాబా వేడుకలను రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు. అంతే కాకుండా స్వతంత్ర సమరయోధుడు వడ్డెర్ల ఆరాధ్య దైవం వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు ప్రభుత్వం స్పందించి రాష్ట్ర పండుగ గుర్తించి ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చిందని గుర్తు చేశారు. బుక్కపట్నం చెరువు కింద ముంపురైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు ప్రభుత్వం స్పందించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం అత్యంత కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని అందుకు ఎమ్మెల్యేకు ప్రజల తరఫున మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు. నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జిగా తాను రాత్రి పగలనకా ప్రజలకు సేవ చేస్తున్నానని వెల్లడించారు. నా ఊపిరి ఉన్నంతవరకు పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. కొంత మంది టీడీపీ నాయకులు పార్టీకి ప్రజలకు , సేవలు అందించకుండా పదవులు, పనుల కోసం ముందువరుసలో ఉన్నారని అలాంటి వారిని పక్కన పెట్టి తీరుతామని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీకి పనిచేసిన వారికే పదవులు కట్టబెడతామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అన్ని గ్రామాలలో రెపరెపలాడాలని అందుకు కార్యకర్తలు సైనికుల పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ప్రమాణస్వీకారం చేసిన చెన్నకృష్ణ ను డైరెక్టర్లు గంగాధర్ ,జయరాం ను ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు ప్రత్యేక శాలువాతో సన్మానించి సత్కరించారు.

### దటీజ్ చింతమనేని ప్రభాకర్ - జోరు వానలో సైతం

## ట్రాఫిక్ కానిస్టేబుల్ బాధ్యత నిర్వహించిన ఎమ్మెల్యే

**దెందులూరు. ఆగస్టు 9 నవభూమి :** చట్ట సభల్లో అతనో సీనియర్ సభ్యుడు - నియోజకవర్గానికి నాయకుడు - ప్రజలెన్నుకున్న పాలకుడు - ప్రభుత్వ వ్యవస్థల పనితీరుకు పర్యవేక్షకుడు - కానీ ప్రజా సమస్యల్లో మాత్రం అతనే తొలి సేవకుడు - ఆయనే దెందులూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజలకు సమస్య ఉంటే వాటి పరిష్కారం కోసం తానే తొలి సేవకుడిగా మారతాననే విషయాన్ని మరోసారి నిరూపించుకున్నారు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. శనివారం ఉదయం జోరు వాన కురుస్తున్న సమయంలో దెందులూరు మండలం సోమవరపాడు వద్ద అటుగా ప్రయాణిస్తున్న దెందులూరు ఎమ్మెల్యేచింతమనేని ప్రభాకర్‌కి అక్కడ రోడ్ల మీద ఉన్న గుంతల్లో నీరు పేర్కొని, మోటారు బైక్‌లు కార్లు లారీలు అస్తవ్యస్తంగా నిలిచిపోయి అక్కడ ట్రాఫిక్ ఆగిపోయి ప్రజలు ఇబ్బంది పడడం గమనించారు. వెంటనే తన కాన్వాయ్ నుంచి దిగిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఎవరూ రావాలని ఎదురు చూడకుండా తానే ఒక ట్రాఫిక్ పోలీస్ గా మారి రోడ్డుకు మధ్యలో నిలబడి ముందుగా భారీ వాహనాలను పక్కకు తప్పించి, ద్విచక్ర వాహనాలను ఒక వైపుగా పోనివ్వడం అదేవిధంగా ఎదురుగా వచ్చే వాహనాలను క్రమబద్ధీకరిస్తూ దాదాపు 20 నిమిషాల పాటు అక్కడ సమయాన్ని కేటాయించి ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ లాగా సమాజసేవకునిగా బాధ్యతలు నిర్వహించి పూర్తిగా ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. అదేవిధంగా ఇంతలా ప్రజలు ఇబ్బంది పడడానికి కారణమైన గుంతలను సైతం తన కార్యాలయ సిబ్బంది ద్వారా ఫోటోలు తీయించి వాటిని ప్రాజెక్టు డైరెక్టర్, నేషనల్ హైవే అథారిటీస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని చెప్పి ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే వాటిపై ప్రజలు ఫిర్యాదు చేసే వరకు ఎదురు చూస్తూ కూర్చోకూడదని స్థానిక కూటమి నాయకులు గానీ నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులు సిబ్బంది గానీ వాటిని గుర్తిస్తే సత్వరమే వాటిని పరిష్కరించే విధంగా నాయకులు అధికారులు సిబ్బంది కూడా ప్రత్యేక చొరవ చూపాలని, అంతేతప్ప ప్రజలు ఫిర్యాదు చేసినప్పుడు చూద్దామనేటువంటి నిర్లక్ష్య ధోరణిని కూడా ఎవరు పాటించకూడదని, ప్రజలకు అవస్థలు పాలు చేస్తున్న గుంతల సమస్యను పరిష్కరించేలా నేషనల్ హైవే అధికారులు కూడా వెంటనే తగిన చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.





## భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు వెంటనే అరెస్ట్ చేయాలి టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ డిమాండ్

**ఉప్పలగుప్తం-నవభూమి:** దళితుల పై వైసీపీ నాయకులు భూమన కరుణాకర్ రెడ్డి తన అనుచరులు కలిసి దళితుల పై దాడిచేసిన ఖండిస్తూ తక్షణమే అరెస్టు చేయాలని అమలాపురం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఈ ఘటన పాల్పడిన ఎంతటి వారినైనా అరెస్ట్ చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలి కుటమీ ప్రభుత్వాన్నికోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరిధర్మపాల్. ఎస్సీ రాష్ట్ర కార్యదర్శి బత్తుల సాయి. నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈతకోటనాగేశ్వరారావు. ఉప్పలగుప్తం మండలం టిడిపి నాయకులు పేయ్యల దుర్గారావు , మధుర నరసింమూర్తి,నాయకులు ముత్తాబత్తుల రమణ. మధుర ప్రతాప్, దేవరపల్లి వీరేష్ కుమార్. బడుగు సత్యనారాయణ. ఆకుమర్తిరమేష్. మందా గద్దయ్య. కాట్రూ కృష్ణ. ధోనిపాటి అశోక్, తదితరులు దాడిని తీవ్రంగా ఖండించారు.

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే టిడిపి మహిళ నేత టి స్వప్న



**అనంతపురం ఆగస్టు 09 నవభూమి:** టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతపురం నగరంలోని టిడిపి కార్యాలయంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి టి. స్వప్న ఎమ్మెల్యే కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ అన్నా చెల్లెల అనుబంధానికి గొప్ప పండుగ లా నిలుస్తుంది అన్నారు. రక్షాబంధమే రాఖీ బంధం అనురాగ బంధాలు అదృశ్యం అవుతున్న తరుణంలో రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ ప్రతి ఏడాది ఘనంగా అన్నా చెల్లెలు జరుపుకోవాలని అన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాని ప్రజలకు తెలియజేశారు.

## జిల్లా ప్రజలకు రక్షా బందన్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

### సోదర సోదరీమణుల ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్


### జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం ఆగస్టు 09 నవభూమి :** జిల్లాలోని సోదర సోదరీమణులందరికీ జిల్లా ఎస్పీ పి.జగదీష్ రాఖీ పౌర్ణమి రక్షా బంధన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి ప్రతీక ఈ రక్షా బందన్ అని అన్నారు.. ఈ మంచి అనుబంధాన్ని, ఆప్యాయతను పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని... రక్షణగా, అండగా నిలిచే సోదరుడికి రాఖీ కట్టి క్షేమంగా... సుఖసంతోషాలతో ఉండాలని సోదరీమణులు కోరుకుంటారన్నారు. సోదర సోదరీ మణుల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. అక్కాతమ్ముళ్ల, అన్నా చెల్లెల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక అని.. వీరి అనురాగానికి సంకేతమైన ఈ పండుగను ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

## రక్షాబంధన్ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలులి

**ఎమ్మిగనూరు, ఆగస్టు 09 (నవభూమి న్యూస్):** రాఖీ పౌర్ణమి సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్లు అధ్యక్షుడు ప్రసన్నకుమార్ హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ చరణ్ చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వ ఆశా వర్కర్లు సంస్థ సభ్యులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసి రాఖీ కట్టడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సందర్భంగా హాస్పిటల్ లో ప్రసవించిన తల్లులను అక్కా చెల్లెమ్మలుగా భావించి ఈ విధంగా సేవ చేసే భాగ్యం లభించినందుకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ మనోహర్, ప్రధాన కార్యదర్శి పంపయ్య, కార్యనిర్వాహక సభ్యులు గందాలం. మణికుమార్, సోషల్ మీడియా అధ్యక్షుడు రాజా బాబు, రాజు,ఆశా వర్కర్లు జయానందకుమారి, మల్లేశ్వరి, పుష్ప, సంతోషమ్మ, వీరేశమ్మ తదితరులు పాల్గొన్నారు.





నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
ఆదివారం
10 ఆగస్టు ,2025

# అద్దంకి మున్సిపాలిటీలో ప్రత్యేకంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ అవగాహన కార్యక్రమం




**అద్దంకి, ఆగస్టు 9 (నవభూమి):** అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు జన్మదినం సందర్భంగా, ఈ రోజు ఉదయం అద్దంకి మున్సిపల్ కార్యాలయం వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 500 అవగాహన పాంప్లెట్లు, 500 జూట్ కవర్లు పాదచారులు, వాహనదారులకు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ డి. రవీంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్స్‌పై నిషేధ ఆదేశాలు జారీ చేసిందని, ప్లాస్టిక్ వాడకం వల్ల ఆరోగ్యానికి మరియు పర్యావరణానికి తీవ్రమైన ముప్పులు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రజలందరూ జూట్, కాటన్, బయో కవర్లను ఉపయోగించి ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. షాపుల యజమానులు కూడా ప్లాస్టిక్ అమ్మకాలు నిలిపివేయాలని, డిసెంబర్ తర్వాత నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు. ప్రజారోగ్య వేదిక జిల్లా అధ్యక్షులు, హెూమియో డాక్టర్ కావూరి రఘుచంద్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ కవర్లు మానవులే కాక సమస్త జీవరాశికి ప్రమాదకరమని, వాటి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు కాటన్ బ్యాగుల వాడకాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం బాధ్యులైన మన్నం త్రిమూర్తులకు మున్సిపాలిటీ తరఫున కమిషనర్ డి. రవీంద్ర అభినందన పత్రాన్ని అందజేశారు. భవిష్యత్తులో ఎవరి శుభదినానైనా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తే, మున్సిపాలిటీ తరఫున వారిని సర్టిఫికేట్‌తో సత్కరిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ డి. బలరామిరెడ్డి, కే. ముత్తయ్య, తోకల శీను, షేక్ కరిముల్లా, అన్నబత్తిన రమేష్, గంగినేని బాబు, పవన్, శ్రీను, సుధాకర్, కరిముల్లా సహా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎటువంటి కలుషితం లేని వారు గిరిజనులు

◆ సంకల్పంతో గిరిజనులు ఎదగాలి ◆ ప్రతి ఒక్కరు తమ పిల్లలను బడికి పంపించాలి ◆ చదువుతోనే గుర్తింపు ◆ జిల్లా రెవెన్యూ అధికారి మలోల









**అనంతపురం, ఆగస్టు 09 నవభూమి బ్యూరో :** స్వదేశీయులకు సంబంధించి భారతీయులలో ఇంకా కలుషితం లేని వారు ఉన్నారంటే వారే గిరిజనులని జిల్లా రెవిన్యూ అధికారి మలోల పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉదయం అనంతపురం పట్టణంలోని గిరిజన భవనం నందు ఆర్ డి ఓ.కేశవనాయుడు, జిల్లా గిరిజన సంక్షేమ సాధికారత అధికారి శ్రీనివాసరావు,ఆర్ యం ఓ.డాక్టర్ హేమలత, తహశీల్దార్ హరి కుమార్, ట్రైకా డైరెక్టర్ రమేష్ నాయక్, డి వి యం సి సభ్యులు చిరంజీవి, మోహన్,సాకే గోవింద్, జిల్లాలోని గిరిజన సంఘాల నాయకులు కేశవ నాయక్,వీరంజనేయులు, రాజు నాయక్ లతో కలిసి నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి మలోల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఆర్ మాట్లాడుతూ స్వదేశీయులకు సంబంధించి ఎటువంటి కలుషితం లేని వారు ఇంకా భారతీయులు ఉన్నారంటే వారే గిరిజనులని తెలిపారు. ప్రపంచంలో ఉన్న ఆదివాసులు (గిరిజనులు) సమాజంలో ఆర్థిక అభివృద్ధికి నోచుకోక వారి హక్కులకు, సాంస్కృతి సాంప్రదాయాలకు భంగం కలుగుతుందని మరియు వీరిని సమాజానికి దూరంగా నెట్టివేయబడుచున్నారని తమ సర్వేల ద్వారా గ్రహించిన ఐక్యరాజ్యసమితి లోని మానవ హక్కుల రక్షణ సబ్ కమిషన్ 1982వ సంవత్సరంలో ఒక ప్రతిపాదన చేయడం జరిగింది. మానవ హక్కుల రక్షణ సబ్ కమిషన్ నివేదిక ఆధారంగా 1994 డిసెంబర్ 23న, ఈ విషయంపై తిరిగి సమావేశం నిర్వహించి, ఆ సమావేశంలో ఆదివాసి హక్కుల పరిరక్షణ కొరకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవము ను ప్రతి సంవత్సరం ఆగస్టు 9న నిర్వహించాలని తీర్మానించి ఆమోదముద్ర వేసింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలలోని ఆదివాసుల మానవ హక్కుల పరిరక్షణ, పర్యావరణ, అభివృద్ధి, విద్య మరియు వైద్య రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహకారం అందించడమే "అంతర్జాతీయ ఆదివాసి" యొక్క ప్రధాన ఉద్దేశంని ఆటు వంటి నిజమైన భారతీయులను ఈరోజు గౌరవించడం కోసం ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలి వీరులు గిరిజనులన్నారని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత భారత రాజ్యాంగం లో గిరిజనులకు పొందు పరిచిన హక్కులు చట్టాల కు అనుగుణంగా గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని తెలిపారు. గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించి హక్కుల కు భంగం కలిగిన వారికి ఆన్యాయం జరిగిన గిరిజనులకు న్యాయం చేయడానికి ఎస్ టి కమిషన్, మానవ హక్కుల కమిటీ, జిల్లాలో అయితే ఎస్ సి ఎస్ టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరుస్తుందని వాటిని అట్టడుగు స్థాయిలో ఉన్న గిరిజనుల వద్దకు తీసుకువెళ్లి వాటిని ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి గిరిజనులు అన్ని విధాలుగా చైతన్య పరచడానికి అధికారులు కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఉపయోగించుకోవడానికి గిరిజనులు ముందుకు రావాలని వారికి సూచించారు. ఎవ్వరో వస్తారు ఎదో చేస్తారని చూడకుండా ఒక సంకల్పంతో గిరిజనులు ఎదగాలని గిరిజనులకు చూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రజలు ప్రతి ఒక్కరు తమ పిల్లలను చదివించుకోవలన్నారు. మనిషి జీవితం లో ఉన్నత స్థాయికి వెళ్ళడానికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సమాజంలో గౌరవం పొందడానికి చదువు ఒక్కటే మార్గమని ప్రతి ఒక్కరు కూడా తమ పిల్లలను బడులకు పంపించి చదివించుకోవాలన్నారు. విద్యార్థులు బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, పారిశ్రామికవేత్తలుగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, ఆహారం, దుస్తుల వంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రం నందు పి జి ఆర్ ఎస్ ద్వారా వారి సమస్యల అర్జీలను స్వీకరించి వెంటనే సమస్యలు పరిష్కరించడానికి సంబంధిత అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా కేంద్రం లో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు చేయుటకు స్థలం కేటాయించాలని, జిల్లాలో అట్రాసి కేసుల కు సంభందించి గిరిజనులకు పరిహారం చెల్లించడం లేదని,ఎస్ టి సబ్ ప్లాన్ నిధులు ఎస్ టి ల అభివృద్ధికి ఉపయోగించాలని, జిల్లా లో గిరిజన గురుకుల పాఠశాలలో అనేక మైన సమస్యలు ఉన్నాయాని, జిల్లా అధికారు వెళ్లి పరిశీలించి సమస్యలను పారిష్కరం చేయాలని. ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని,ఇంకా గ్రామస్థాయి లో చాలా వరకు సమస్యలు ఉన్నాయని, అధికారులు గిరిజనుల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు విన్నవించారు. గిరిజన సంఘాల నాయకులు చెప్పిన సమస్యల ను నోట్ చేసుకోవడం జరిగిందని ప్రభుత్వము, జిల్లా కలెక్టర్ గారి దృష్టి కి తీసుకెళ్లి పరిశీలించి సమస్యలను పరిష్కరం చేయుటకు చర్యలు తీసుకుంటామని డిఆర్ఓ వారికి చూచించారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వాలన చేసి డాక్టర్ బి ఆర్. అంబెద్కర్ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు,ఏకలవ్య, గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలు చేసిన సాంస్కృతిక, గిరిజన నృత్యాలు అందరిని అలరించాయి.

# వియస్ఆర్ ఫంక్షన్ హాల్‌ని ప్రారంభించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి






**నెల్లూరు,ఆగస్టు 9,(నవభూమి):** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని మినీ బైపాస్ రోడ్డులో సప్తగిరి కాలనీ దగ్గర నూతన వియస్ఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొని.. వియస్ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత ఊరందరూ మల్లికార్జున్,23వ డివిజన్ కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి,22వ డివిజన్ కార్పొరేటర్ మూలే విజయభాస్కర్ రెడ్డి,బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా వియస్ఆర్ ఫంక్షన్ హాల్ ని ప్రారంభించారు. వియస్ఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి... శాలువాలతో సత్కరించి.. ఫంక్షన్ హాల్ అధినేత ఊరందరూ మల్లికార్జున్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగర ప్రజల అభిరుచులనుగుణంగా అత్యంత నూతన హంగులతో వియస్ ఆర్ ఫంక్షన్ హాల్‌ని అందుబాటులోకి తీసుకొనిరావడం అభినందనీయమన్నారు. అనంతరం వియస్ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత ఊరందరూ మల్లికార్జున్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన వియస్ఆర్ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్ని శుభకార్యాలకు,ఫంక్షన్లకు ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా వియస్ఆర్ ఫంక్షన్ హాల్ ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ఫంక్షన్ హాల్ ని సరసమైన ధరకే అందుబాటులోకి తీసుకొని వచ్చామని.. ఫంక్షన్ హాల్‌ని ఆదరించాలని కోరారు. వియస్ ఆర్ ఫంక్షన్ హాల్ బుకింగ్ కోసం 9849167789 ఫోన్ నెంబర్ కి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వియస్ఆర్ ఫంక్షన్ హాల్ సిబ్బంది, బంధుమిత్రులు,తదితరులు పాల్గొన్నారు.

# కొబ్బరి బొండాల, వివిధ రంగాల చిరు వ్యాపారులకు సీజనల్ వ్యాధులపై సూచనలు



**బాపట్ల - నవభూమి :** కొబ్బరి బొండాల వ్యాపారులతో పాటు వివిధ రంగాల చిరు వ్యాపారులు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు తాగి పడేసిన కొబ్బరి బోండాలను ముక్కలుగా చేయడంతో పాటు, కుళ్లిపోయిన కూరగాయలను, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను, నీటిని నిల్వ ఉంచకుండా పరిశుభ్రత చేసుకోవాలంటూ కొబ్బరి బోండాల వ్యాపారులకు బాపట్ల ఆర్డిఓ గ్లోరియా సూచనలు తెలిపారు. సీజనల్ వ్యాధులు వ్యాపించు అవకాశాలు ఉన్న నేపథ్యంలో చిరు వ్యాపారాలు చేసే ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. కొబ్బరి బొండాలను బొండాలుగా పడేయడం ద్వారా దోమలు ఉత్పత్తి చెందే అవకాశాలు ఉన్నాయని తాగి పడేసిన కొబ్బరి బొండాలను ముక్కలుగా వేరువేరుగా చేయాలన్నారు. అధికారుల నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా తాగే నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగాలని, ఏదైనా చిన్నపాటి అనారోగ్య సమస్య వస్తే తక్షణమే వైద్యులను సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో ఆర్ఎంపీలుగా వైద్యం అందించే వారి వద్ద వైద్యం పొందకుండా వైద్యశాలకు వెళ్లి వైద్యుల ద్వారానే వైద్య సేవలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రఘునాథ్ రెడ్డి, తాసిల్దార్ సలీమా అధికారులు పాల్గొన్నారు.

# వివేక పాస్టర్ స్కూల్‌లో షార్ట్ సర్క్యూట్

## అగ్నికి ఆహుతి అయిన ఆఫీస్ రూమ్

**బాపట్ల -నవభూమి :** బాపట్ల పట్టణం సూర్యలంక రహదారిలోని వివేక పాస్టర్ స్కూల్లో అగ్ని ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవటం వల్లన అగ్ని ప్రమాదం సంభవించింది. రాఖీ పండుగ సందర్భంగా స్కూలుకు సెలవులు నేపథ్యంలో తప్పిన పెను ప్రమాదం. సంఘటన స్థలానికి చేరుకొని వివేక పాస్టర్ స్కూల్ లో మంటలు అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది .





# పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు




**బాపట్ల - నవభూమి :** బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాలను మేరకు జిల్లాలో అధికంగా నమోదవుతున్న ప్రమాదకర సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు సోకకుండా పట్టణంలో అన్ని ప్రాంతాల లో పారిశుద్ధ్యం మెరుగుదలకు సంబంధించి మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథరెడ్డి సూచనలను అనుసరించి పారిశుద్ధ్యం మెరుగుదల చర్యలను యుద్ధ ప్రాతిపదికన ప్రజారోగ్య విభాగ అధికారులు, సిబ్బంది చేపట్టారు . అందులో భాగంగా లోతట్టు ప్రాంతమైన 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ లో మున్సిపల్ కమిషనర్ పర్యటించారు. లోతట్టు ప్రాంతం అయినందున వర్షపు నీరు నిలిచి ఉండడం గమనించిన మున్సిపల్ కమిషనర్ నీటిని మరల్చడానికి అప్పటికప్పుడు జెసిబి తెప్పించి దాని సాయంతో మార్గం ఏర్పరిచి వర్షపు నీటిని డ్రైనేజీలోకి మళ్ళించారు. అలాగ్గే మోటార్ల సాయంతో కూడాను నీటిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. అనంతరం ఆ నేలపై యాంటీ లార్వాల్ పిచికారి, బ్లీచింగ్ చల్లించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఎక్కడైనా వర్షపు నీరు నిలిచి ఉన్నయెడల నీరు మరల్చడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలను చేయాలని అట్లు లేనియెడల నీటిపై యాంటీ లార్వాల్ పిచికారి నిర్వహించాలని సూచించారు. దోమల నివారణకు వార్డుల లో ప్రతిరోజు ఫాగింగ్ నిర్వహించాలని అన్నారు. పటేల్ పటేల్ నగర్, జి.బి.సి.రోడ్డు వెంబడి మూసి ఉన్న డ్రైనేజీల లో దే ఫాగింగ్ నిర్వహించారు. ఇప్పటికే దోమల లార్వా వృద్ధి చెందకుండా శనివారం రోజున పట్టణంలోని నీరు నిలిచి ఉన్న అన్ని నీటి కుంటల లో గంబూషియా చేపలను నీటిలో విడుదల చేయడం జరిగిందన్నారు. పట్టణ పరిధిలోని అన్ని డ్రైనేజీల లో పూడికతీత పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలను అనుసరించి పట్టణంలో జరుగుతున్న డ్రైనేజీ పూడిక తీత పనులను శానిటరీ ఇన్స్పెక్టర్లు దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రధాన రోడ్ల లో అంతర్గత వీధుల లో ఎక్కడ కూడాను చెత్త నిలువలు ఉండరాదని సూచించారు. ఈ ప్రమాదకర వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తులను చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు కూడాను ప్రజారోగ్య విభాగ అధికారులు సచివాలయ పారిశుద్ధ్య , పర్యావరణ కార్యదర్శులు సమన్వయంతో వార్డుల లో క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య కార్మికులు పనితీరును పరిశీలించి పారిశుధ్యం మెరుగుదలకు అవసరమైన సూచనలను చేయాలని ఆదేశించారు. పట్టణ పారిశుద్ధ్యం విషయమై మున్సిపల్ కమిషనర్ కి ఎప్పటికప్పుడు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా విషయమై మాట్లాడుతూ క్లోరిన్ పరీక్షలను ప్రతిరోజు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. పైపులైను లీకేజీలను గుర్తించి వెంటనే సరి చేయాలని సూచించారు. సిబ్బంది ఎవరు కూడాను ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారి అనుమతి లేకుండా పట్టణ పరిధి విడిచి వెళ్లరాదని వరుస సెలవులు ఉన్నా ప్రజారోగ్యం విషయమై విధులు నిర్వహించాలని అన్నారు. అందుకు విరుద్ధంగా ఎవరైన ప్రవర్తించిన యెడల క్రమశిక్షణ చర్యలకు వెనుకాడేది లేదని సిబ్బందిని హెచ్చరించారు. వారి వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్ ,సి. హెచ్. కరుణా,పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఉన్నారు.





# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి



**అనంతపురం, ఆగస్టు 09 నవభూమి బ్యూరో :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 11వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణఈనెల 11వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్స్అప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పలమనేరు నియోజకవర్గం వర్షాలకు భారీ వృక్షం కూలి పంట నష్టం



**పెద్దపంజాణి, ఆగస్టు 9(నవ భూమి):** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఓ భారీ వృక్షం నేలకొరకడంతో టమాటా పంటకు భారీ నష్టం వాటిల్లినదని మద్దలకుంట గ్రామానికి చెందిన రైతు ముని రెడ్డి వాపోయాడు.

రైతు పొలం పక్కనే వంక ఉండేదని ఇటీవల ఆ వంకను పూజ చేసి రోడ్డు వేయడంతో నీరు మొత్తం తన పంట పొలాలపై వచ్చి నీటి తాకిడికి పాత కాలం నాటి భారీ చెట్టు తన పొలం పైన పడటంతో పంట మొత్తం నేలకొరిగిందని కన్నీరు పరువమయ్యారు. గతంలో టమాటాకు సరైన రేటు లేకపోవడంతో భారీగా నష్టాలను కూడికపోయానని దేవుడు కరుణించి టమాటాకు గిట్టుబాటు ధర రావడంతో కష్టాల నుంచి అప్పుల వారి నుంచి గట్టెక్కుదాం అని ఆశించే సమయంలో ఇలా జరగడం తో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడని తెలిపారు.

## జగనన్న మాటే శాసనంగా ప్రజలకు సేవ చేస్తున్న

# డాక్టర్ ఈవూరు గణేష్‌ని పరామర్శిస్తున్న చల్లా రామయ్య

**బాపట్ల - నవభూమి :** రేపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ ని ఆయన నివాసంలో బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు, సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య విలేకరులకు మాట్లాడుతూ ఈవూరు గణేష్ డాక్టర్ గా ప్రజలకు ఎన్నో సేవలు అందించడమే గాకుండా మన మాజీ సీఎం జగన్ ఆదేశాల మేరకు ఒక మంచి నాయకుడుగా పార్టీ కార్యక్రమాలలో రేపల్లె నియోజకవర్గ స్థాయిలో పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి పార్టీ బలోపేతం కోసం ఈవూరు గణేష్ కృషి చేస్తూ అలాగే ఈ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, పథకాలను అన్నీ కూడా అమలు చేయాలని రేపల్లె ప్రజల తరపున గళమెత్తుతూ నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈవూరు గణేష్ త్వరగా కోలుకొని మంచి ఆరోగ్యంతో ప్రజల ముందుకు వచ్చి మరిన్ని సేవలు అందించాలని మేమంతా మనసారా కోరుకుంటున్నామని ఈ సందర్భంగా చల్లా రామయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనేజర్ కసుకుర్తి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
8 విజయవాడ
ఆదివారం
10 । ఆగస్టు ,2025

## కోగిలేరు సచివాలయంలో కేంద్ర బృందం పరిశీలన



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ ఆగస్టు 9:** జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం అధికారులు శనివారం మండలంలోని కోగిలేరు సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా అమలవుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, పెన్షన్లు, స్వయం సహాయక సంఘాల రుణాల మంజూరుపై లబ్ధిదారులతో నేరుగా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నుండి పలు పథకాల ద్వారా మంజూరు అవుతున్న నిధులు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో లబ్ధి పొంది సంతోషంగా ఉన్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించడంతో ఉపాధి హామీ వేతన దారులు పనులు చేసుకోవడానికి కొత్తగా పనిముట్లు ఇవ్వాలని, దినసరి వేతనం పెంచాలని కోరడంతో వారి అభ్యర్థన మేరకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులు ఆ నిధులతో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి మంజూరైన నిధులతో గ్రామపంచాయితీ పరిధిలో చేపట్టిన కొన్ని పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, జాతీయస్థాయి పర్యవేక్షణ కమిటీ అధికారులు సునీల్, మణికంఠన్, ప్రశాంత్, ఇంచార్జ్ ఎంపీడీవో శారదా దేవి, ఏపీవో మురుగేషన్, ఏపీఎం నీరజ, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, ఎంసీఓ సుధాకర్, సచివాలయ సిబ్బంది, నాయకులు నాగేశ్వరరావు, రామచంద్ర, బాలాజీ, శంకర్, పరమేశ్వర తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ ఎమ్మెల్యేలు

### ఆదివాసీల బిడ్డలు ఉన్నత స్థాయికి ఎదగాలి: కలెక్టర్








**మాడుగుల ఆగస్టు 10 నవభూమి:** చీడికాడ : మాడుగుల నియోజక వర్గం చీడికాడ మండలం లోని కొనాం గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మాడుగుల నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి, చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన గిరిజన సాంప్రదాయాల యొక్క స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదివాసీ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఆదివాసీ బిడ్డలకు ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి అని ఆకాంక్షించారు. విద్యార్థులు చెడు అలవాట్లు కు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరి రక్షణ లో గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు కీలక పాత్ర పోషిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం చోడవరం ఎమ్మెల్యే లకు కలెక్టర్ రాఖీ కట్టి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. రాఖీ కట్టిన సందర్భంగా కలెక్టర్ కు పట్టు వస్త్రాలు బహుకరించారు. అనంతరం వరి నాట్లకు సిద్ధంగా ఉం ఆ మడిలో కలెక్టర్ మరియు ఎమ్మెల్యే లు వరి నాట్లు నాటారు. ఈ కార్యక్రమం లో మాడుగుల ఎంపీపీ వెంకట రాజారాం, కూటమి నాయకులు కార్యకర్తలు ఆదివాసీ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యుడు, అల్లూరి, వెన్నెలకంటి స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**బాపట్ల - నవభూమి :** ఏకలవ్యుడు, అల్లూరి, వెన్నెలకంటి స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఇ.టి.సి హాల్‌లో ప్రపంచ ఆదివాసి దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజులు ముఖ్య అతిథులు పాల్గొన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఒక సోదరి, ఆదివాసీలు ఆప్యాయంగా అన్నా అని పిలుస్తూ ఎమ్మెల్యేకి రాఖీ కట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ ఆదివాసుల సాంస్కృతిక జీవనాన్ని, హక్కులను పరిరక్షించాలనే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి నిర్ణయంతో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు9న ప్రతీ ఏటా జరుపుకుంటున్నామన్నారు. ప్రజల కోసం పోరాటాలు చేసే వాళ్లు చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఏకలవ్యుడు, అల్లూరి, వెన్నెలకంటి స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవనశైలి ఆదివాసుల సొంతం అన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆదివాసీల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం నిత్యం కృషిచేస్తుందన్నారు. ఆదివాసీ కళలు, జీవన విధానాన్ని కాపాడుకుంటేనే మన ఉనికిని కాపాడుకున్న వాళ్ళమవుతామన్నారు. ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో, ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.





## శక్తి టీం సభ్యులకు రాఖీలు కట్టిన మహిళలు







**బాపట్ల - నవభూమి :** రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని అపూర్వ ఘటన బాపట్ల జిల్లా చీరాల పట్టణంలో చోటు చేసుకుంది. శనివారం బాపట్ల జిల్లా చీరాల సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న శక్తి బృందానికి పట్టణంలో వివిధ ప్రదేశాలలో పనిచేసే మహిళలు స్వచ్ఛందంగా రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి పోలీసు వ్యవస్థ మీద ఉన్న గౌరవాన్ని చాట్టారు. ఈ సందర్భంగా గోరంట్ల హాస్పిటల్‌లో పనిచేసే నర్సులు మాట్లాడుతూ ప్రతిరోజు వారు విధులకు వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు శక్తి బృందం సిబ్బంది డ్యూటీ చేస్తూ ఉంటారని అందువలన వారు ప్రశాంతంగా ఏ సమయంలోనైనా విధులకు హాజరవుతున్నామని తెలిపారు. స్వాతి షాపింగ్ మాల్‌లో పని చేసే మహిళా సిబ్బంది మాట్లాడుతూ శక్తి బృందం నిరంతరం మార్కెట్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ ఉండటం, అవగాహన కార్యక్రమాలు కల్పించడం వలన ఆకతాయిల బెడద తగ్గిందని, వారి పని ప్రశాంతంగా చేసుకుంటున్నారని, వారు ఆటోలో వెళుతున్న, రాత్రి సమయంలో ఇంటికి వెళుతున్న శక్తి టీం ఒకటి ఉన్నదని ధైర్యం ఉందని అందుకే ఈ రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని పోలీస్ సిబ్బందిని తమ కుటుంబ సభ్యులుగా భావించి రాఖీ కట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చీరాల సబ్ డివిజన్ శక్తి టీం సబ్ ఇన్స్పెక్టర్ హరిబాబు మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల, ఇంకోలు, అద్దంకి సర్కిల్స్ పరిధిలోని పాఠశాలలో, కళాశాలలో, మహిళలు పనిచేసే ప్రాంతాలు, ఎక్కువ రద్దీగా ఉండే ప్రదేశాల్లో, హాస్టల్స్ వద్ద శక్తి బృందం సిబ్బంది శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయటం, వారి చేత శక్తి యాప్ డౌన్లోడ్ చేపించడం, ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఏం చేయాలనే విషయాల గురించి వివరించడం, సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పించడం, గస్తీ తిరగటం, ఎక్కడైనా ఆకతాయిలతో సమస్య ఉంటే ఆ ప్రదేశంలో సంచరించడం వంటివి చేస్తున్నామని దీని ద్వారా మహిళల్లో అద్భుతమైన స్పందన వచ్చిందని, ఆ స్పందనకి ప్రతిఫలంగానే శనివారం వారందరూ మమ్మల్ని కుటుంబ సభ్యులుగా భావించి మాకు రాఖీలు కట్టారని దీనివలన మాకు ఎంతో ఉద్యోగ సంతృప్తి దక్కిందని ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా ఎస్పీకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## వేగేశన అభివృద్ధి కళ్ళకు కనిపించటం లేదా

### టిడిపి సీనియర్ నాయకులు మందపాటి ఆంద్రేయ



**బాపట్ల - నవభూమి :** ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అభివృద్ధి కళ్ళకు కనిపించటం లేదా అని టిడిపి సీనియర్ నాయకులు మందపాటి ఆంద్రేయ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏడాది కాలంలోనే బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అభివృద్ధి ప్రజా సంక్షేమం రెండు కళ్ళుగా బాపట్ల నియోజకవర్గంలో తనదైన ముద్ర వేసుకుంటున్నారని చెప్పారు. బాపట్ల నియోజకవర్గం పరిధిలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవారిపాలెం మూడు మండలాల్లో రోడ్లుకు మరమ్మత్తులు సాగునీటి కాలువలకు ఆధునీకరణ నూతనంగా రోడ్ల నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. ఏడాది కాలంలోనే సుమారు రూ.500 కోట్లతో బాపట్ల అభివృద్ధికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రతిపాదనలు ప్రభుత్వానికి సమర్పించారని గుర్తు చేశారు. ఇవేమీ తెలియనట్లు ప్రతిపక్ష పార్టీలు నరేంద్ర వర్మపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఆర్థికంగా అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు రాష్ట్ర పురోభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పులు తీర్చేందుకు చంద్రబాబు నాయుడు సంపద సృష్టిస్తూ మరోవైపు ప్రజా సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మపై విమర్శలు చేయటం మానుకోవాలని లేకుంటే తగిన బుద్ధి చెబుతామని మందపాటి హెచ్చరించారు.

## కర్ణాటక హైకోర్టు జడ్జిని కలిసిన ఆర్డిఓ, తాసిల్దార్



**బాపట్ల - నవభూమి:** బాపట్ల పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ నిమిత్తం బాపట్ల విచ్చేసిన కర్ణాటక హైకోర్టు జడ్జి ని ఆర్డీవో గ్లోరియా, తాసిల్దార్ షలీమా మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## గంజాయితో నలుగురి అరెస్ట్



**మండపేట, నవభూమి:-** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని మారేడుబాక పంచాయతీ పరిధిలోగల సాయినగర్‌లో గంజా యితో నలుగురిని పట్టుకున్నామని పట్టణ ఎస్ఐ రాము తెలిపారు. గురువారం రాత్రి సాయినగర్ లో యవత గంజాయి సేవిస్తున్నారని సమాచారం రావడంతో దాడి చేశామన్నారు. మారేడు బాకకు చెందిన ఇద్దరు యువకులు, అనపర్తికి చెందిన యువకుడు, మండపేట పట్టణానికి చెందిన 17 ఏళ్ల బాలికను ఆదుపులోకి తీసుకుని వారి నుంచి 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి ఆలమూరు కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌విధించారని ఎస్ఐ తెలిపారు.

## నామినేటెడ్ జోష్



**రాజమహేంద్రవరం నవభూమి:-** సార్వత్రిక ఎన్నికలు జరిగి పద్నాలుగు నెలలు గడిచాయి. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎదురుదెబ్బలు తిని నిలబడిన పార్టీ జెండాలు మోసిన నాయకులకు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఒక్కొక్కటిగా దక్కుతున్నాయి. రాజమహేంద్రవరానికి చెందిన అనేక మంది నాయకులకు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ముఖ్యమైన పదవులు దక్కుతున్నాయి. పదవులు కేటాయింపులో మిత్ర ధర్మాన్ని పాటిస్తూ ముందుగు సాగుతున్నారు. దీంతో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు పదవులు లభించాయి. రాష్ట్ర స్థాయి పదవులు.. శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్‌గా కుడిపూడి సత్తిబాబు(టీడీపీ), టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా గంటా స్వరూప(జనసేన), క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా మంతెన సత్యనారాయణ రాజు(టీడీపీ)లకు అవకాశం లభించింది. తాజాగా రాజమహేంద్రవరంలో ఎండోమెంట్ కమిటీలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రతిపాదించగా కొంతమంది నాయకులను ఆయా బోర్డుల్లో ఛైర్మన్లు, డైరెక్టర్లుగా ప్రభుత్వం నియమించింది. ఏండోమెంట్ కమిటీల్లో..రాజ మహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలో 14 ఎండోమెంట్ కమిటీలకు అభ్యర్థుల పేర్లను ఎమ్మెల్యే వాసు ప్రతిపాదించగా వాటి లో నాలుగు కమిటీలకు ప్రభుత్వం ఆయోదం తెలిపింది. మరో నాలుగింటికి కూడా పేర్లు దా దాపు ఖరారయ్యాయి. ఇందులో జాంపేట ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ ఛైర్మన్‌గా దాసరి గురునాధరావ ు(జనసేన), సారంగధరేశ్వరాలయం కమిటీ ఛైర్మన్‌గా కేవీడీఎస్‌సీవీ చౌదరి(టీడీపీ), కోరుకొండ రోడ్డు శ్రీవల్లి సుబ్రహ్మణేశ్వరాలయ కమిటీ ఛైర్మన్‌గా యేడిద వీర వెంకట దుర్గాప్రసాద్ (జనసేన), గోదావరి బండ్ రోడ్డు నాళం భీమరాజు వీధిలోని విఘ్నేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్‌గా మద్ది వెంకట నాగపూర్ణ శ్రీ సత్యనారాయణరావు(టీడీపీ), నేషనల్ సీనియర్ బేసిక్ స్కూల్ కమిటీ ఛైర్మన్‌గా చింతా జోగినాయుడు(టీడీపీ)ని ఎంపిక చేశా రు. అలాగే పందిరి మహదేవుడు సత్రం ఛైర్మన్‌గా రెడ్డి మణేశ్వరరావు(టీడీపీ), గోదావరి బండ్ ఉమామార్కండేయ స్వామి దేవస్థానం ఛైర్మన్‌గా మదన్ సింగ్‌రాజ్ పురోహిత్(టీడీపీ), శ్రామలాంబ దేవస్థానం ఛైర్మన్‌గా కడియాల వీరభద్రరావులను ప్రతిపాదించారు. ఇంకా వేణుగోపాలస్వామి దేవస్థానం సహా ఆరు కమిటీలను నియమించాల్సి వుంది. అందులో బీజేపీకి ప్రాధాన్యత వుండే అవకాశం ఉంది. పక్కా ప్రణాళికతో..కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా టీడీపీ ట్రేడ్ విభాగం నేత తవ్వా రాజును, ఆర్యాపురం బ్యాం కు ఎన్నికల్లో ఛైర్మన్‌గా చల్లా శంకర్రావు ప్యానల్‌ను, జాంపేట కోపరేటివ్ బ్యాంకు ప్యానల్‌ను గెలిపించుకున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తన నియోజకవర్గంలో కూటమి నేతలకు పదవులను అప్పగించేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తాజా ఎండోమెంట్ కమిటీల్లో 140 మందికి అవకాశం కల్పించారు. ఇంకా నగరంలో ప్రతిష్టాత్మక హితకారిణి సమాజం ట్రస్ట్, గౌత మి జీవకారుణ్య సంఘం కమిటీలను నియమించాల్సివుంది. మరో ఏడు నెలల్లో కార్పొరేషన్ ఎన్ని కలు జరిగే అవకాశం ఉన్నందున పక్కా ప్రణా ళికతో ఎమ్మెల్యే ముందుకు సాగుతున్నారు.

## ఇస్తారా..ఎలాగని!

**కాకినాడ, నవభూమి:-** ఉమ్మడి జిల్లాలో సీనరేజి వసూళ్ల కాంట్రాక్టు గడువు ముగియడంతో మళ్లీ దక్కించుకునేం దుకు సుధాకర్ ఇన్‌ఫ్రా పావులు కదుపుతోంది. గత నెల 13వ తేదీతో కాంట్రాక్టు రద్దవడంతో తిరిగి వర్క్ ఆర్డరు తెచ్చుకునేందుకు పైరవీలు ముమ్మరం చేసింది. గత వైసీపీ హయాంలో అడ్డగోలుగా ఈ కంపెనీకి జగన్ సర్కారు రెండే ళ్లపాటు సీనరేజీ వసూలు కాంట్రాక్టు కట్టబె ట్టేసింది. దీంతో ఎక్కడికక్కడ ముక్కుపిండి సీన రేజీ వసూళ్లు చేసి కోట్లకు కోట్లు లాభాలు అర్జిం చారు. అయితే గడువు ముగియడంతో సదరు సంస్థ తిరిగి మళ్లీ దక్కించుకునేందుకు తెగ ప్రయత్నాలు చేస్తోంది. ప్రభుత్వం టెండర్లు పిలిస్తే కాంట్రాక్టు దక్కుతుందో లేదోనన్న అను మానంతో ముందే పైరవీలకు దిగుతోంది. నె ల్లూరుకు చెందిన సదరు కాంట్రాక్టరు ఇప్పటికే గనుల శాఖకు రూ.25 కోట్ల వరకు బాకీ పడ్డా రు. అధికారులు ఒత్తిడి తెచ్చినా కట్టలేదు. మరో పక్క ఇటీవల కాంట్రాక్టు గడువు ముగుస్తోన్న సమయంలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సదరు కంపెనీ ప్రతినిధులు బిల్లులే లేకుండా నేరుగా నగదు వసూలు చేయడం వివాదాస్పదమైంది. అప్పట్లో అప్పనంగా కొట్టేసి...ఉమ్మడి జిల్లాలో భారీ నల్లరాతి కొండలు, గ్రావెల్, మట్టి, లేటరైట్ తవ్వకాలకు అనుమతు లివ్వడం ద్వారా ఏటా కోట్లలో ఆదాయం ప్రభు త్వానికి సమకూరుతోంది. ప్రత్తిపాడు, తుని, పెద్దాపురం, రాజమహేంద్రవరం రూరల్, రాజా నగరం, సీతానగరం, పి.గన్నవరం, రాజోలు, ముమ్మిడివరం తదితర నియోజకవర్గాల్లో క్వారీ, గ్రావెల్, మట్టి తవ్వకాల ద్వారా గనుల శాఖకు అధిక రాబడి వస్తోంది. ఉమ్మడి తూర్పుగోదా వరి జిల్లా గనుల శాఖకు ఏటా రూ.407 కోట్ల వరకు రాబడి వచ్చేది. గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు దీనిపైనే కన్నేశారు. చిన్న తరహా ఖని జాల సీనరేజి వసూలు బాధ్యత నుంచి గనుల శాఖను పక్కన పెట్టి మూడో కంటికి తెలి యకుండా మొట్టమొదటిసారిగా సుధాకర్ ఇన్‌ఫ్రా అనే ప్రైవేటు కంపెనీకి కట్టబెట్టేశారు. 2023 ఏప్రిల్ నుంచి 2025 ఏప్రిల్ వరకు రెండేళ్లపాటు ఇచ్చారు. రెండేళ్లకు కలిపి కేవలం ప్రభుత్వానికి రూ.233 కోట్లు చెల్లిస్తే చాలని షరతు విధించారు. అది కూడా నెలకు రూ.9.70 కోట్ల చొప్పు న 24 వాయిదాల్లో చెల్లించే వెసులు బాటు ఇచ్చారు. భారీగా ఆదాయం పిండాల్సిన చోట కారుచౌకగా కట్టబెట్టేసి తెరవెనుక అప్పటి ప్రభుత్వ పెద్దలు కోట్లలో నొక్కేశారు. మళ్లీ మాకే దక్కాలి...ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ కాంట్రా క్టు రద్దయి 25 రోజులు అవుతోంది. దీంతో తిరిగి ప్రభుత్వం కొత్తగా టెండర్లు పిలిచి సీనరేజీ వసూలు అర్హత గల కంపెనీకి కట్టబెట్టాలి. అయితే ఇంకా కసరత్తు మొదలవలేదు. ఇటీవల ప్రభుత్వం కొన్ని ఉమ్మడి జిల్లాలకు కొత్తగా సీన రేజీ వసూళ్లకు ప్రైవేటు సంస్థలను ఆహ్వానిస్తూ టెండర్లు పిలిచింది. గడువు ముగిసిన జిల్లాలకు ఇంకా టెండర్లు పిలవలేదు. త్వరలో వీటిని జారీ చేసే అవకాశం ఉంది. కొత్త కంపెనీ ఖరారయ్యే వరకు ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో గనులశాఖ సీనరేజీ వసూలు చేస్తోంది. ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు స్వీకరిస్తోంది. ఈ క్రమంలో అసలు ఎవరు చెల్లిస్తున్నారు? ఎవరు చెల్లించకుండా ఖనిజాలను తరలిస్తున్నారనేది గనులశాఖ అస లు పట్టించుకోవడం లేదు. మరో పక్క కొత్త టెండర్లు పిలిస్తే పోటీ పెరిగి తనకు కాంట్రాక్టు దక్కదనే ఆందోళన సుధాకర్ ఇన్‌ఫ్రాను వేధి స్తోంది. గత వైసీపీ హయాంలో ఉమ్మడి జిల్లా సీనరేజీ వసూలు కాంట్రాక్టును తెర వెనుక లా లూచీతో రెండేళ్లకు కేవలం రూ.233 కోట్లే చెల్లిం చేలా కారుచౌకగా కొట్టేసింది. ఇప్పుడు కొత్తగా టెండర్లు పిలిస్తే ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీనరేజీ డబ్బులను భారీగా పెంచాలి. దాదాపు రెట్టింపుస్థాయిలో అయినా బిడ్ అమౌంట్ పెం చాల్సి ఉంటుందని అధికారులే చెబుతున్నారు. తద్వారా ఖజానాకు ఆదాయం పెరుగుతుంది. సదరు కాంట్రాక్టరు మాత్రం టెండర్ల వరకు వెళ్ల కుండా మళ్లీ పాత ధరకే కారుచౌకగా వసూళ్ల కాంట్రాక్టు కొట్టేయాలని ప్రయత్నం చేస్తున్నారు. నాడంతా ఇష్టారాజ్యంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొండలు, గుట్ట లు, గ్రావెల్, క్వారీలు ఉన్న ప్రతి చోటా సదరు సంస్థ సొంతంగా మనుషులను నియమించి, మైనింగ్ ఏరియాలో సీసీ కెమెరాలు బిగించి సొంత రసీదులతో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసింది. ఎవరు ఏ చిన్న మట్టి, గ్రావెల్ తవ్వుకున్నా ముక్కు పిండి సీనరేజి వసూలు చేసింది. ప్రత్తి పాడు, తుని నియోజకవర్గాల్లో వందలాది క్వారీల నుంచి నల్లరాయి ఇతర జిల్లా లకు ఎగుమతవగా, ఆ లారీల నుంచి ఒక్క రూపాయి వదల కుండా ముక్కు పిండి నెలనెలా కోట్లలో డబ్బులు పిండే సింది. ప్రభుత్వానికి నెలకు కట్టాల్సిన రూ.9.70 కోట్లకు బదులు రూ.15 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ కంపెనీకి గత నెల 13తో సీనరేజీ వసూలు కాంట్రాక్టు రద్దయిపోయింది. పోతూపోతూ సదరు కంపెనీ ప్రతినిధులు ఉమ్మడి జిల్లాలో బిల్లులు లేకుండా నేరుగా నగదు వసూ ళ్లకు దిగింది. దీంతో రౌతులపూడి, కోనసీమ జిల్లాల్లో జనం తిరగబడ్డారు. బకాయి రూ.25 కోట్లు సదరు కాంట్రాక్టరు ప్రభుత్వానికి రూ.25 కోట్ల వరకు బాకీ పడ్డారు. గత వైసీపీ హయాంలో రౌతులపూడిలో అర బిందో సంస్థ నిర్మించే కొత్త పోర్టు కోసం భారీ నల్లరాయి కొండను కేటా యించారు. ఇందుకోసం ఆ కంపెనీ ప్రభుత్వానికి సీనరేజీ కట్టాల్సి ఉంది. కానీ అరబిందో కోసం జగన్ సర్కారు ఒక్క రూపాయి కూడా సీనరేజీ గనులశాఖకు కట్టక్కర్లేకుండా రూ.20 కోట్ల వరకు మినహాయింపు ఇచ్చేసింది. అరబిందో కోసం రద్దు చేసిన సీనరేజీ వల్ల తన రాబడి తగ్గిపోయిందని రూ.20 కోట్ల సీనరేజీ డబ్బులో కొంత వాటా తన పాత బకాయిలకు సర్దు బాటు చేయాలంటూ అప్పట్లో గనులశాఖను సదరు సుధాకర్ ఇన్‌ఫ్రా కోరింది. ఈలోపు ఎన్ని కలు వచ్చేయడంతో సదరు కాంట్రాక్టర్ అను కున్న పనికాలేదు. ఈలోపు ప్రభుత్వం మార డంతో అధికారులేమో సర్దుబాటు కుదరదని, డబ్బులు చెల్లించాలని తెగేసి చెప్పారు. అయినా ఇంకా ఈ సంస్థ బాకీలు చెల్లించ లేదు. తిరిగి నష్టపోయానంటూ ఇప్పుడు కొత్తగా కాంట్రాక్టు కొట్టేయడానికి పావులు కదుపుతోంది.

